మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 17 నవంబరు 2024 పేజీలు 8

# అరకొర హామీలతో ఏడాది పూర్తి

- వివాదాలు, ఛీత్కారాలు, అసంతృప్తులు
- హైడ్రా కూల్చివేతలతో విమర్శల వెల్లువ
- అరడజన్ సార్లు పర్యటించిన సిఎం రేవంత్ రెడ్డి
- మరో సారి విజయోత్సవాల రాకకు రంగం సిద్ధం
- ఆశల పల్లకిలో శ్రీహరికి మంత్రి పదవి
- ఎమ్మెల్యేల తీరుపై సీనియర్ల గుర్రు
- తాజాగా కొడంగల్ ఘటనతో కాంగ్రెస్‌కు చిక్కులు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో గత అంసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగిన ఆ పార్టీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించింది. రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో ప్రజాపాలన చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఏడాది పూర్తి అయింది. ఈ సమస్త కాలంలో వివాదాలు, ఛీత్కారాలు, అసంతృప్తులు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, చిక్కులు, చికాకులకే సమయం కాస్త ముగుసింది. 10 సంవత్సరాల టిఆర్‌యస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఆ తరువాత 6 గ్యారంటీలతో హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది కాలంగా అరకొర వాగ్దానాలతోనే ప్రజాపాలన కొనసాగించింది. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం తప్ప మిగతా గ్యారెంటీలు చాలా చోట్ల పూర్తిస్థాయిలో అమలు కాలేదు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు అరడజన్ సార్లకు పైగా పర్యటించారు. కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంలో మరోసారి ఆయన ఈ జిల్లాలో పర్యటిస్తారు అని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నందున పలు జిల్లాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారు. అందులో భాగంగానే మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా సిఎం రేవంత్‌రెడ్డి హాజరౌతారు అని ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూలు ఖరారు అయిందని తెలుస్తుంది. ఏ ముహూర్తాన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో తెలియదు కాని ఎక్కడ చూసిన వివాదాలు, ఛీత్కారాలు, అసంతృప్తులు, విమర్శలు కనిపిస్తున్నాయి. సంవత్సరం కాలం పాటు ఇదే వ్యవహారంతో ప్రజలు విసిగిపోయారు. తాజాగా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గ్రామంలో ఫార్మా భూముల కేటాయింపు వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవల ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై రైతులు దాడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు జరిగాయి. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా చిక్కుల్లో పడేసింది. ముఖ్యంగా హైడ్రా పేరిట రాష్ట్రవ్యాప్తంగా కూల్చివేతలు చేపట్టే చర్యలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను తీసుకొచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మిగతా 2లో

నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్య బోధన కేంద్రాలుగా

## అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలి

- అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలుగా జిల్లాలోని అంగన్వాడి సెంటర్లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం బిజినపల్లి లోని 5వ అంగన్ వాడి కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధ్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ అంగని వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడిలో ఇచ్చే గుడ్డు నాణ్యతలను స్వయంగా పరిశీలించారు, మరియు ప్రి స్కూల్ పిల్లల హాజరును కలెక్టర్ పరిశీలించారు. అంతే కాకుండా అంగనీ వాడి కేంద్రములో ఉన్న పిల్లల,ఎత్తుల,బరువులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి సిడిపిఓతో అడిగి తెలుసుకున్నారు. సిడిపివోలు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యమైన గుడ్లను సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులకు రైమ్స్ తో పాటు బొమ్మలతో గుర్తింపు పదాల గుర్తింపు లను పరిచయం చేయించాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, బిజినపల్లి సిడిపిఓ సంగీత, అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరి, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో 4024 మంది అభ్యర్థులతో పాటు, 15 మంది దివ్యాంగ అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 4 రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపరిండెంట్లను నియమించినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణిహాల్‌లో మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పగడ్బందీగా పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు.పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి దిగిన పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు, ఆభరణాలు, షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పరీక్షా సమయానికి అభ్యర్థులు హాజరగుటకు ప్రత్యేకంగా అన్ని రూట్లలో బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా పోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు.

విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు

## కార్యాచరణ మొదలు పెట్టాలి

- వనపర్తి జిల్లా కే.జి.బి.వి లు, ఆశ్రమ పాఠశాలల నుండి విద్యార్థులు ఐ. ఐ.టి., ఎన్. ఐ.టి. మెడికల్ సీట్లు సంపాదించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లాలోని కే.జి.బి.వి లు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్న ఏ ఒక్క విద్యార్థి పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కాకుండా డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కే.జి.బి.వి, ఆశ్రమ పాఠశాలలు, బెస్ట్ ఎవెలబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఆయా విద్యాలయాలు, పాఠశాలల నుండి 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత వివరాలను పరిశీలించారు. గత సంవత్సరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల ఆధారంగా చేసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు అందుకు గల కారణాలు ఎంటి, ఇప్పుడు ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి అన్నాడో తెలుసుకొని వెనుకబడిన విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతి నిర్వహించాలని స్పెషల్ ఆగిసర్లను ఆదేశించారు. ఈసారి ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా చూసుకోవాలని, అదేసమయంలో చురుకుగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. చురుకైన విద్యార్థుల జాబితా తయారు చేయాలని వారిని ఐఐటి, ఎన్.ఐ.టి, ఉస్మానియా మెడికల్ క్యాంపస్ లను సందర్శించి స్ఫూర్తి పొందేందుకు కార్యాచరణ చేపట్టాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వనపర్తి విద్యార్థులు ఐఐటి, ఎన్. ఐ.టి, ఉస్మానియా మెడికల్ క్యాంపస్ లో సీటు పొందే విధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. మిగతా 2లో

# అరకొర హామీలతో ఏడాది ప్రజాపాలన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కూడా అనుమతి లేని అక్రమ నిర్మాణాలను తొలగించడంతోపాటు చెరువులు, కుంటాలు, నాలాలు, గ్రీన్‌బెల్ట్ పరిధిలో ఉన్న కట్టడాలను తొలిగించేందుకు మున్సిపాల్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది. మహబూబ్‌నగర్ చుట్టూ ఉన్న చెరువులు, నాలాలు కుదింపుకు గురైయ్యాయి. వీటిని ఆక్రమించి ఎక్కడ పడితే అక్కడ అక్రమణ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రజలకు తీవ్ర సమస్య ఏర్పడింది. ఎన్నో సంవత్సరాల నుండి ఈ సమస్య ఉన్నప్పటికిని ఏ ప్రభుత్వం కూడా వీటి జోలికి వెళ్ళలేదు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా పేరిట కూల్చివేత చేపట్టడం వివాదాస్పదంగా మారింది. ఈ వ్యవహారంలో చాలాచోట్ల బాదితులు కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్‌రెడ్డి జిల్లాంతట ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బిసి సమాజిక వర్గానికి చెందిన ముదిరాజ్ కులస్తులకు ఒకరికి మంత్రి పదవి కట్టబెడుతానని హామీ ఇచ్చారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఓడిపోయాడు. అప్పటి నుండి మంత్రి పదవి హామీగానే మిగిలిపోయింది. రాష్ట్రంలోనే కాంగ్రెస్ నుండి గెలుపొందిన ఏకైక ముదిరాజ్ ముద్దుబిడ్డ మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరికి మంత్రి పదవి ఖచ్చితంగా వస్తుందని అందరు భావించారు. ఇప్పటికిని అదే ఆశతో ఉన్నారు. ఏడాది పూర్తి అయిన శ్రీహరికి మంత్రి పదవి ఆశల పల్లకిలో ఉన్నట్లు కనిపిస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం అనిచోట్ల కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతినిథ్యం వహిస్తున్నారు. ఆయా తాలుకాలలో సీనియర్లను కాదని కొత్తగా వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇచ్చి నామినేటెడ్ పదవులు కట్టబెట్టడంతో పాటు పార్టీ పదవులు కూడా కావల్సిన వారికి ఇస్తూన్నారు అని ఈ విషయంలో ఆయా ఎమ్మెల్యేల పనితీరుపై పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కార్యాచరణ మొదలు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

దీనికొరకు జిల్లా యంత్రాంగం నుండి ఎలాంటి సహకారం కావాలన్న అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి డాక్టర్లు, అడిషనల్ కలక్టర్, తాను సైతం వచ్చి విద్యార్థులతో మాట్లాడి స్ఫూర్తి నింపేందుకు ప్రతి శుక్రవారం ఒక గంట సమయం శేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వార్షిక పరీక్షలు మార్చిలో ఉంటాయని అనంతరం ఏప్రిల్ నుండి వివిధ కళాశాలల్లో చెరికకు పోటీ పరీక్షలు ఉంటాయి కాబట్టి ఇప్పుడు చాలా విలువైన సమయమని ఈ సమయాన్ని ఇప్పటి నుంచే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఈ.ఓ గోవింద రాజులు, జి.సి.డి. ఓ శుభలక్ష్మీ, కే.జి.బి.వి ల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్** : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంపై ఏపీఎంలు, పిఎసిఎస్ ల సీఈఓలతో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మొత్తం ఎన్ని పీపీసీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి, ఇంకా ఎన్ని పీపీసీలు ప్రారంభం కావాల్సి ఉంది అనే విషయాలపై ఆరా తీశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏపీఎంలు, సీఈఓ లు తమ పరిధిలో ఉన్న పిపీసీలను ప్రతిరోజు సందర్శించి ధాన్యం తేమ తనిఖీ చేయాలని ఆదేశించారు. పిపీసీలలో ధాన్యం కొనుగోలు విషయంలో ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం తీసుకోవట్లేదు అనే ఫిర్యాదులు రాకూడదని చెప్పారు. సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ కచ్చితంగా 14 శాతం లోపే ఉండాలని, అంతకుమించి ఎక్కువ ఉంటే అసలు కొనుగోలు చేయవద్దని చెప్పారు. ఎక్కువ తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయమని ఎవరు ఒత్తిళ్లు చేసిన తీసుకోవద్దని చెప్పారు. తేమశాతం సరిగా వస్తే వెంటనే కొనుగోలు చేసి రైతులకు త్వరగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తూకాలు, గన్నీ బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, కాలిబర్ మీటర్లు ఇంకా ఏమైనా అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సమావేశంలో డిసిఓ ప్రసాదరావు, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డి ఎం వైపి రమేష్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు అభివృద్ధికి కల్వకుంట్ల కుటుంబం అడ్డు

- ప్రస్థానం చోటే పథనం తప్పదు
- రాజకీయ మనుగడ కోసం కెటిఆర్, హరీష్ పాకులాట
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ పై కల్వకుంట్ల కుటుంబం విషం చిమ్ముతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధికి కల్వకుంట్ల కుటుంబం అడ్డంకిగా మారిందని విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చోటే ఆయన పతనం తప్పదు అని హెచ్చరించారు. వెనుకబడిన కొడంగల్ ప్రాంతంలో 75 సంవత్సరాలలో కానీ అభివృద్ధి ఇప్పుడే ప్రారంభం అయిందన్నారు. పాలమూరు ప్రజలు చమట నమ్ముకున్న వాళ్ళం, మమ్మల్ని ఇబ్బందులు గురి చేస్తే మట్టి కొట్టుకు పోతారు అని హెచ్చరించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అంటేనే కల్వకుంట్ల కుటుంబం ఒంటికాలిపై నిలబడి జిల్లా అభివృద్ధిని మోకాళ్ళు అడ్డు పెడుతుందని ఆయన మండిపడ్డారు. కరీంనగర్ వదిలి మహబూబ్ నగర్ జిల్లా కు వలస వచ్చిన కేసిఆర్ ను చేరదీసి గుండెలో పెట్టుకొని అక్కున చేర్చుకుని కేసిఆర్ ను గెలిపించిన మహబూబ్ నగర్ అభివృద్ధి కి ఆటంకం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాలేశ్వరం కంటే ముందు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిపి, అదే ఉత్తర తెలంగాణ మెదక్, కరీంనగర్ లోని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షకోట్ల తో సాగు నీరు అందించే ప్రయత్నం చేశారని అన్నారు. కొడంగల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని అత్యంత వెనుకబడిన ప్రాంతమని, అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక, ఉపాధి అవకాశాలు లేక వేల సంఖ్యలో వలసలు పోతున్నారని, వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఈ ప్రాంతపు బిడ్డ ముఖ్యమంత్రి గా ఎదిగి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని తనను ఎన్నుకున్నందుకు వారి రుణం తీర్చుకోవాల్సిన అవకాశం వచ్చి వెనుకబడిన కొడంగల్ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ ఏరియా గా మార్చే ప్రయత్నంలో భూసేకరణ చేస్తుంటే, ఏమిటికి ఏమి కాలేదని, ఆదిలోనే హంస పాదు అన్నట్లు కేటిఆర్, హరీష్ రావు ప్రజలను ఉసిగొల్పి ఇటీవల జిల్లా కలెక్టర్ పైనే హత్యాయత్నం చేశారని ఆయన ఆరోపించారు. సిరిసిల్ల, సిద్దిపేట రెండు నగరాలు కూడా 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని,ఎన్నో ఇండస్ట్రీలను ఏర్పాటు చేసి, లక్ష ఉద్యోగాలు దాకా అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని, మరి మన మహబూబ్ నగర్ జిల్లా ఏమి పాపం చేసిందని ఆయన విరుచుకుపడ్డారు. అమాయకులైన కొందరు గిరిజనులను ముందు ఉంచుకుని తన రాజకీయ గూండాలను ముందు పెట్టుకొని జిల్లా కలెక్టర్ పైన దాడి చేయడం హేయమైన చర్య అని దానిని పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ చీరలు, కేసిఆర్ కిట్లు పేరున సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు సిరిసిల్ల కు ఇచ్చుకున్నారని అన్నారు. పరిశ్రమలు తీసుకుని వచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తే, వెనుకబడిన ప్రాంతాలు, అక్కడి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంచి ఆలోచన చేసి ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే కేటిఆర్ నీచ రాజకీయాలకు బీజం వేస్తున్నారని అన్నారు. వెనుకబడిన కొడంగల్ 75 సంవత్సరాలలో లేని అభివృద్ధి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే కొడంగల్ నియోజకవర్గం లో మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కళాశాల తో పాటు మహబూబ్ నగర్ లో ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు, ఐటిఐ కళాశాల ను అప్ గ్రేడ్ చేసుకొని ఎటిసి సెంటర్ చేసుకొన్నామని, దేవరకద్ర లో డిగ్రీ కళాశాల, జడ్చర్ల లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తా వుంటే సహకరించాల్సిందిపోయి రాక్షసులుగా పాలమూరు ప్రజలమీద పడ్డారని తెలిపారు. గతంలో పోలేపల్లి సెజ్ ఏర్పాటు చేసిన సందర్భంగా మేము ఆనాడు రాజకీయాలు ప్రక్కన పెట్టి, బాధ్యతా రహితంగా కొట్లాడలేదని, కలిసిమెలిసి జడ్చర్ల సెజ్‌లో ప్రజలకోసం పనిచేశామని ఇప్పుడు సుమారు 30 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించాయని ఆయన చెప్పారు. మీరంటే చేసిన మేలును మరిచిపోతారని, మేము అలా కాదని, మహబూబ్ నగర్ జిల్లా ప్రజల రుణం, ఈ మట్టి రుణం తీర్చుకొంటామని, రానున్న 5 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారాన్ని అందిస్తామని, మీ హయాం లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు నష్టపరిహారాన్ని కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మేము వారికి నష్టపరిహారాన్ని ఇచ్చామని, మీకు విధ్వంసం చేయడం మాత్రమే తెలుసు, ఎవరైనా సంతోషంగా ఉంటే మీరు కళ్ళలో నిప్పులు పోసుకుంటారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు చెమటను నమ్ముకుని బ్రతుకుతున్నామని అలాంటి వారి కడుపు కొట్టడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహేందర్, బెనహర్, ఏర్పుల నాగరాజు, జేసిఆర్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో ప్రజలకు ఎంతో మేలు

- స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సహకార సంఘాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా శనివారం కల్వకుర్తి పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షతన వ్యవస్థాపక ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి ఏడు రంగుల జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలతో గ్రామీణ స్థాయి ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుస్తుందన్నారు, అందరూ ఆర్థికంగా ఎదిగేందుకు సహకార సంఘాల పాత్ర అమోఘమన్నారు, సహకార సంఘాల్లో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఎమ్మెల్యే కోరారు, సహకార సంఘాల బలోపేతానికి కృషి తెలిపారు, రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు, రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల అభివృద్దే దేశాభివృద్ధి అని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేసి మాట నిలబెట్టు కుందన్నారు, ప్రతి రైతుకు చేసి తీరుతామని ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు, తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ వికాసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా సహకార సంస్థలు మార్పుకు కీలక ఏజెంట్లుగా వ్యవహరిస్తూ సమ్మిళిత వృద్ధి, సుపరిపాలన స్థిరమైన అభివృద్ధి ని ప్రతిబింబిస్తాయని అన్నపూర్ణ తెలిపారు, సహకార సంఘాలకు టెక్నాలజీ ఎంతో అవసరం అన్నారు, ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్టర్ తెలంగాణ సహకార సంఘం పరిమళ, తుమ్మ ప్రసాద్, డిసిఒ మాడుగుల రఘునాథరావు, సూపర్ ఇండెంట్ మధు రావు, పిఎసిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, రంగాపూర్ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కల్వకుర్తి వైస్ చైర్మన్ శ్యామ్, సీఈవో వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ రద్దు విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎవరు కలక్టరేట్ కు రావద్దని సూచించారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉమామహేశ్వరంలో డాక్టర్ అనురాధ ప్రత్యేక పూజలు





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో శుక్రవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్‌చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయానికి వచ్చిన మహిళలతో కలిసి కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక మాసంలో ఆలయ ప్రాంగణంలో వెలిగించి ఆకాశదీపాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక పౌర్ణమి రోజున ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి స్వామివారి కి పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ వెంట దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ పాలకమండల సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఐక్యత కోసమే మాలల మహా పాదయాత్ర

**- జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి**



**పాలమూరు మేజర్‌న్యూస్:** రైతు దళితుల ఐక్యత కోసమే మాలల మహాపాదయాత్ర కొనసాగుతుందని, జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాలులో జరిగిన ముఖ్య నాయకుల సమావేశలో ఆయన మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, పెరిగిన దళితుల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ 25 శాతానికి పెంచాలనే డిమాండ్తో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రాజ్యాధికారం సాధన లక్ష్యంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం నాటికి ఐదు వందల కిలోమీటర్లు పూర్తయిందన్నారు. అనంతరం డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించనున్న మాలల మహా సంగ్రామ సభ కరపత్రాలు నాయకులూత కలిసి విడుదల చేశారు. సమావేశంలోజిల్లా అధ్యక్షుడు గండీటి చిన్న,జిల్లా ఉపాధ్యక్షు బ్యాగరి దాసు,జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు బ్యాగరి సత్తయ్య, గాజ వెంకట్రాములు, రామచంద్రయ్య. జిల్లా ప్రచార కార్యదర్శి టంకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేవలకు దూరంగా గోపాల మిత్ర కేంద్రం



**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని గోకారం గ్రామంలో పాడి పశువులు రోగాల బారిన పడితే చికిత్స అందించడానికి నిర్మించిన గోపాల మిత్ర భవనం సిబ్బంది నిర్లక్ష్యంతో పశు వైద్య సేవలకు దూరమయ్యింది. ప్రభుత్వం లక్షలు వెచ్చించి పశువుల చికిత్స కోసం నిర్మించిన భవనం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేని కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పశు వైద్యానికి ఉపయోగించకుండా తమ సొంత అవసరాలకు వాడుకుంటూ పాడి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల వైద్య నిమిత్తం నిర్మించిన భవనాన్ని వాడుకలోకి తీసుకువచ్చి పశు వైద్యానికి మాత్రమే వినియోగించాలని పాడి రైతులు కోరుతున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- కనీస మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు - డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి**





**లింగాల,మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని, రైతులకు అన్ని విధాలుగా అండగా తెలుస్తుందని డిసిసిబి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలతోపాటు సురాపూర్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే ముఖ్యమైన భావించి ఆర్థిక భారం ఎంతైనా భరిస్తూ రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దక్కిందని అన్నారు. స్వయానా రైతు అయినా సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతులు పండించిన ధాన్యాన్ని కనీసం మద్దతు ద్వారా తో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు సన్నాలకు 500 బోనస్ ప్రకటించారన్నారు .రైతులు ఎక్కడికిఏ పోనవసరం లేకుండా రైతుల ఇబ్బందులను తొలగిస్తూ వారికి చేరువలో అంబటిపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో లింగాల, అంబటిపల్లి, అవుసలికుంట, జిలుగుపల్లి గ్రామాలలో అదేవిధంగా ఐకెపి ద్వారా మండలంలో మరో నాలుగు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320 ,సాధారణ రకానికి రూ.2300 లకు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి ఎండబెట్టాలని సుమారు ఒక కిలో వరి ధాన్యం శాంపిల్ను కొనుగోలు కేంద్రం వద్ద చూయించి టోకెన్ పొందాలని సూచించారు టోకెన్ లో చూపించిన తేదీన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకొని రావాలని కోరారు. మధ్యవర్తులు దళారుల బారిన రైతులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. సింగిల్ విండోల పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు వెంకటగిరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇతనల్ కంపనీ నిర్మాణం నిలిపివేయాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించిన రైతులు



**ఐజ మేజర్‌న్యూస్:** శనివారం రోజు రాజోలి మండలం కు చెందిన రైతులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు కు ఇథనాల్ కంపెనీ నిర్మాణం చేపట్టవద్దని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాజోలి 2009 లో వచ్చిన వరదల కారణంగా ప్రజలు రైతులు తీవ్ర నష్టాలను చవిచూడడం జరిగింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో ప్రస్తుతం ఇతనల్ కంపెనీ అనే పెద్ద బాంబు వాళ్ళ నెత్తిపై పడినట్లు అయింది, ఈ ఇథనాల్ కంపెనీ నిర్మాణం చేయడం ద్వారా పెద్ద ధన్వాడ,చిన్న ధన్వాడ,నసనూరు,మాన్ దొడ్డి, చిన్నతంద్రపాడు, నౌరోజి క్యాంపు, వేణి సోంపురం,కేశవరం, తుమ్మెళ్ళ,పచ్చర్ల, తనగల,పెద్ద తాంద్రపాడు, రాజోలి గ్రామాల రైతులు తమ పంట పొలాలు బీడు భూములుగా మారే అవకాశం ఉన్నది. అదికాక ఈ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం వల్ల పంట పొలాలు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉన్నది. ప్రజల జీవన విధానం ప్రమాదంలో నెట్టివేయబడుతుందని రైతులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లకు వివరించారు. అలంపూర్ నియోజకవర్గం ప్రజల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లను ప్రజలు, రైతులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వారు మాట్లాడుతూ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజోలి మండలంలోని వివిధ గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో పక్కడబందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయ 8.30 నుండి 9.30 వరకు అనుమటించాలని 9.30 కు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.30 వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించి 2.30 గంటలకు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. పరీక్షా హాల్లోకి విద్యార్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే వస్తువులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జీరాక్ష్ సెంటర్లో మూసి ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు.వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో గ్రూప్ 3 పరీక్ష ప్రాంతీయ సమన్వయకర్త రామ్ నరేష్ యాదవ్, చీఫ్ సూపర్డెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఐదు వేల విలువగల ఖోఖో అంకలేట్స్‌ను అందజేసిన మాజీ యంపీపీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కర్ని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పిడి బి.రూప ఇన్చార్జ్ ఆధ్వర్యంలో,ఈనెల 13 నుండి నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఖో ఖో 40 మంది క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు మాజీ యంపీపీ కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, స్థానిక మాజీ సర్పంచ్ రాఘవేందర్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా ఖో ఖో ఉపాధ్యక్షుడు విశ్రాంత పి ఈ టి బి.గోపాలం,శిక్షణ శిబిరాన్ని సందర్శించి, క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించి, 40 మంది జాతీయస్థాయి బాలబాలికలకు ఐదువేల విలువ చేసే ఖో ఖో అంకలేట్స్ ను క్రీడాకారులకు అందించారు. ఖో ఖో స్పెషల్ కోచ్లు రంజిత్, సతీష్ ద్వారా మెరుగైన క్రీడా మెలకువలను, క్రీడా నైపుణ్యతను నేర్చుకొని, ఈనెల 25 నుండి 29 వరకు ఉత్తర ప్రదేశ్ మీర్టులో జరుగు జాతీయ స్థాయి జూనియర్స్ బాలబాలికల పోటీల్లో రాణించి, విజయం సాధించాలని, తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టను పెంచాలని కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్ తెలిపారు. ఖో ఖో కోచ్ లైన రంజిత్ ,సతీష్, బి.గోపాలం, పి డి బి.రూప, తెలంగాణ బాలికల జట్టు క్యాప్టెన్ కీర్తన ,బాలుర జట్టు కెప్టెన్ సుదీర్, జాతీయ స్థాయి క్రీడాకారిణి శశిరేఖ కర్ని లను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమేష్, నరసింహ, రంగప్ప క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు
### - వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వారోత్సవాల్లో భాగంగా శనివారం మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ మల్లు నర్సింహ్మా రెడ్డి ఆద్వర్యంలో పాఠశాల స్థాయి లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులుఉత్సాహంగా పాల్గొన్నారు. " మొబైల్ ఫోను ఇంటర్నెట్ "అనే అంశంపై పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లు నర్సి%శీ%హ్మారెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో జ్ఞానానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, గ్రంథాలయాలతోనే జ్ఞానం పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుంటే అన్ని పోటీ పరీక్షల్లో నెగ్గుతారన్నారు. సోమవారం 'చిత్రలేఖనం', మంగళవారం 'రంగోలి' పోటీలు ఉంటాయని విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ శ్యాం సుందర్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుడు



**మహబూబ్నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు చత్తీస్ గడ్ రాష్ట్రం రాజ్ గౌన్‌లో జరిగే 68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 జాతీయస్థాయి బాలుర ఛాంపియన్ షిప్ పాల్గొనే తెలంగాణ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ అండర్ 17 బాలుర జట్టుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తక్షశిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే ద్రోణదత్తా జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ద్రోణదత్తా ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు కేసముద్రం లో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 17 పోటీలలో తనలో ఉన్న నైపుణ్యాలను కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మక్సాయిడ్ బిన్ అహ్మద్ జాకీర్ అడ్వకేట్, నస్రుల్లా హైదర్, జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ద్రోణదత్తా ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ బాస్కెట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు కే శుభాన్ జి, నిర్వాహక కార్యదర్శి మీ ఖాలేద్ అలీ, సహాయక కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఫరూక్ ముకరం, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు.

## చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి
### - బాలల సంరక్షణ అధికారి సురేందర్



**గోపాలపేట మేజర్‌న్యూస్:** చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని లేనిచో శిక్షాహారులు అవుతారని బాలల సంరక్షణ అధికారి సురేందర్ అన్నారు శుక్రవారం మండల కేంద్రము లోనీ మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన చట్టబద్ధ దత్తత విధానం గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రీయ దత్తత వనరుల సంస్థ (%ఝుతీఝ%) కారా లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా దత్తత ప్రక్రియ మొదలవుతుందని సంబంధిత ధ్రువపత్రాల పరిశీలన దత్తత తీసుకోవడం దత్తత ధ్రువపత్రం స్వీకరణ విచారణ మొదలగు అంశాలు దత్తత తీసుకునే తల్లిదండ్రులకు ఎటువంటి మానసిక శారీరక సమస్యలు లేకుండా ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు అప్లై చేసుకుని కారా ద్వారా చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని అక్రమ దత్తత తీసుకోవడం వలన నేరం అవుతుందని ఇందుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని బాలల సంరక్షణ అధికారి సురేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో వివోలు ఎంఎంఎస్ ప్రెసిడెంట్ నిర్మల తదితరులున్నారు.

# అలంపూర్ మున్సిపల్ లో ...మోసం ...మోసం...

### - మున్సిపాలిటీలో అవినీతి కంపు - గడ్డివాముకు ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులు
### - అలంపూర్ మున్సిపల్‌లో అధికారులు నిద్రమత్తు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** దేవుడు వరమిచ్చిన భక్తుడు ఆలయాలు దర్శించుకున్న ఆలయాలో ఉన్న పూజారి భక్తునికి ఇలాంటి దేవుని దర్శనం చేపట్టకపోవడంతో ఆలయాలకు వచ్చిన భక్తుడు దేవుని భక్తితో దేవుని దర్శించుకుని ఆలయాలలో కొంతమందిని వ్యతిరేకిస్తూ కోపబడుతూ దర్శించిన దర్శనమును దేవుని దర్శించుకొని ముందుకు వెళుతున్నారు కానీ అలంపూర్ మున్సిపాలిటీలోని దేవుని సన్నిధిలో ఉన్న ఆలయ పూజారులు భక్తులను దీవిస్తున్న మున్సిపాలిటీలోని అధికారులు కొంతమంది తమకు అందించే అధికారులను దృష్టిలో ఉంచుకొని వచ్చిన విధంగా మున్సిపాలిటీలో నెలకొన్న ఖాళీ స్థలాలకు పడిపోయిన ఇండ్లకు ఇండ్ల స్థలాలు ఇస్తూ మున్సిపాలిటీలో తాము ఆడిందట పడిందా పడదా మున్సిపల్ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనుకున్న కడిగి దోచేస్తూ మున్సిపాలిటీలో మేము చెప్పిందే విధంగా భావిస్తున్న అధికారులు ఖాళీ స్థలంలో ఎలాంటి ఇల్లు లేకున్నా ఉన్నది ఉన్నట్లు గతంలో కొన్ని సంవత్సరాలు క్రితం ఇల్లు పడిపోయాయని వాటిపై ఇంటిని వల్ల సృష్టించి అమ్మే లకు అలవాటు పడుతూ మున్సిపాలిటీలో అవినీతి పరంగా మారడం జరుగుతుంది అని ఆరోపణలు విలువ ఎత్తుతున్నాయి ఈ తతాంగం జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అలంపూర్లో ఏడవ వార్డులో గతంలో కొంతమంది అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా మున్సిపాలిటీ పరిధిలోని గత 40 సంవత్సరాల క్రితం ఇల్లు లేకున్నా వేరే ఇల్లు పడిపోయి వాటి ఇంటి నెంబర్ను ఇల్లు లేని వాటిలో ఇంటి నెంబర్ ఇస్తూ అలంపూర్ మున్సిపాలిటీ అధికారులు తమకు ఆడింది ఆట పడింది పాటగా మామూలు పుచ్చుకొని ఇల్లు లేని ఖాళీ స్థలాల్లో కూడా ఇంటి నెంబర్ లిస్టు ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాల నుండి పశువుల తొట్టిని ఏర్పాటు చేసుకొని ఖాళీ స్థానంలో ఉన్న వాము దొడ్డిని ఏర్పాటు చేసి వాటికి ఆలంపూర్ మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్ ఇవ్వడం ఎంతవరకు స్వభావాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు కళ్ళం దొడ్డిలో ఏర్పాటుచేసిన బామును అధికారులు కళ్ళు మూసుకుని నిద్రమత్తులో ఉండి వాటిని పరిశీలించకుండా ఇంటి నెంబర్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని ఆయా కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులలో ఆయా కాలనీలో ఉన్న వార్డులలో కేవలం అధికారులు తూతూ మంత్రంగా పరిశీలించడం చూస్తూ అనుమతులు ఉన్న ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా కేవలం అధికారులు ఎంత మాత్రం పరిశీలించకపోవడం సూచన ఏమని ప్రజలు చర్చించుకుంటున్నారు కానీ ఏడవ వార్డులో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేని ఆ ప్రదేశంలో ఇల్లు కట్టకుండా కట్టినట్లు అధికారులు సృష్టించి 28-31లో ఇల్లు ఉందని సృష్టించి ఆలంపూర్ మున్సిపాలిటీలో అధికారులు మాయాజాలం చేసి వాటిని పరిశీలించి ఇల్లు నిర్మాణంలో ఉండి శిథిలావస్థకు చేరుకున్నట్లు మున్సిపల్ అధికారులు స్పృశించడం చాలా దుర్మార్గమైన విషయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అలంపూర్ మున్సిపల్‌లో అవినీతి :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేకంగా అలంపూర్ మున్సిపల్ లో ఇక్కడ జరుగుతున్న అవినీతిని జిల్లా కలెక్టర్ రాష్ట్ర అధికారులు ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో అలంపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిని ఎవరు అరికట్ట లేకపోతున్నారు అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ మున్సిపాలిటీలో వచ్చిన అధికారులు తాము ఆడిందట పాడింది పాటగా అధికారులకు మున్సిపల్ లో జరుగుతున్న అవినీతిపై తెలిసిన మరియు పాలక మండలి నాయకులు తెలిసిన ఎలాంటి అవినీతిని అరికట్టలేకపోతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఏడవ వార్డులో 21- 31 లో కొంతమంది అవినీతిపరులు తమ ఆడింది ఆట పడింది పడక వాటిలలో వెల్లువెత్తుతున్న యారో పనులు వెల్లువెత్తుతున్నాయి మున్సిపాలిటీలోని కొంతమంది రాజకీయ నాయకులు తమ భర్తలు రాజకీయాలలో పాల్గొని అమ్మేమలకు అలవాటు పడి మేము పూర్తిస్థాయిలో వారికి ఎలాంటి ఇల్లు కట్టకుండా ఇంటి నెంబర్ ఇప్పిస్తామని దాదాపు పెద్ద మొత్తంలో పూర్తిస్థాయిలో డబ్బులు తీసుకొని మున్సిపాలిలోని అవినీతికి పాల్ప ఉన్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ఇతను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా పాల్పడుతూ అల్లంపూర్లో తను ఆడింది ఆట పాడింది పాటగా వెలువెత్తుతున్నారని ఆరోపణ దండిగా వెలువెత్తుతున్నాయి. గతంలో ఇతను పై చాలా ఆరోపణలు వచ్చి ఇతను ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ నిధులపై చాలా ఆరోపణలు వచ్చి ఉన్నాయని ఉద్యోగానికి సస్పెండ్ కు ఆరోపణలు వచ్చిన కొంతమంది కాపాడి అతన్ని కాపాడడం జరిగిందని కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు తెలిపారు.

## సినీ డైరెక్టర్ వివాహ దినోత్సవ సందర్భంగా విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ
### - హాజరైన గంటా కవిత సెక్రటరీ డిస్టిక్ ఆథారిలిటీ విజయభారతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు






**ఐజ మేజర్ న్యూస్ :** సినీ డైరెక్టర్ ఎన్ శంకర్ పెళ్లిరోజును పురస్క రించుకొని అయిజ పటణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులకు ఘంటా కవితా దేవి సెక్రటరీ డిస్టిక్ ఆథారిలిటీ జోగుళాంబ గద్వాల వారి ఆధ్వర్యంలో దర్శకుడు విష్ణు విద్యార్థినిలకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బాలికలకు బాల్యవివాహాలు, విద్య పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నేటి సమాజానికి ఆదర్శప్రాయులుగా పేదవారు చదువులు ఉండాలి అని, ఆ పేదవారి చదువులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని, కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలిచిన విష్ణు కు ధన్యవాదాలు అంటూ సమాజంలో డబ్బు చాలామంది దగ్గర ఉంటుందని ఆ డబ్బులు ఆపదలో ఉన్నవారికి, పేదవారికి ఇచ్చే దాతృత్వం కొందరికే ఉంటుందని పుస్తకాల దాత చింతకుంట విష్ణును కొనియాడారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. నేటి సమాజానికి అనుగుణంగా లఘుచిత్రాలు తీస్తున్న షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ శేషు (ఉరి) లఘుచిత్ర పోస్టర్ ను బాలికల ఆద్వర్యంలో బ్యానర్ రిలీజ్ చేస్తూ ,ఇలాంటి లఘుచిత్రాలను మరెన్నో తీయాలంటూ అభినందించారు. ప్రస్తుతం శేషు బాల్యవివాహాలపై తీస్తున్న ఈలఘు చిత్రాని అందరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జడ్జి రాజేందర్, చైల్డ్ వేల్ఫర్ కమిటీ సభ్యురాలు జయభారతి, బాలల సంరక్షణ సభ్యులు రవి,కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడ్, ఎస్వో బసమ్మ,కస్తూర్బా బాలికలు, పివి నరసింహ, వెంకట్రాములు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాత ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి 18వ వరకు కార్తీక లక్ష దీపోత్సవ కార్యక్రమం జరుపుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ , వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు, ఇందులో భాగంగా శనివారం 24 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు, సాయంత్రం కేదారినాథ్ ఆలయ అవతారంలో మహిళల ముగ్గు వేశారు, ముగ్గు చుట్టూ, ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించారు, ఈనెల 18 న లక్ష దీపోత్సవం, జ్వాల తోరణం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు జయ రాములు , శ్రీనివాస్, వెంకటేష్, పోర్ల నాగరాజ్ , విజయ్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు కొత్త విజయలక్ష్మి, దేవి, శ్రీలత, లంకాల సుజాత, శెట్టి పల్లవి, రేఖ,జ్యోతి, నిర్మల, ప్రసన్న, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు

- రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- గత ప్రభుత్వ హయాంలో రైతులు మోసపోయారు
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వెల్దండ మేజర్ న్యూస్ :** దళాలను నమ్మి రైతులు మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శ్రీశైల దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో శనివారం హైదరాబాదుకు వెళ్తుండగా మార్గమధ్యలో వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై గల శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ వద్ద కొద్దిసేపు ఆగి రైస్ మిల్లులో ఆరబెట్టి ఉన్న వడ్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు, అనంతరం రైతులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర అందిస్తామన్నారు, ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుందని రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం విక్రయించాలని మంత్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏలాంటి సమస్యలు ఎదురైన వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఏ పంటలను సాగు చేస్తున్నారని మంత్రి రైతులను అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి వారికి అండగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు, డిసెంబర్ చివరి నాటికి రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు, కార్యక్రమంలో కలీం, లక్ష్మయ్య, రామకృష్ణ, ఆనంద్ కుమార్ తోపాటు తదితరులు ఉన్నారు.

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు పరిశీలించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ పరిశీలించారు. శనివారం జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ హైస్కూల్, నోబుల్ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ -3 పరీక్షల కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులు, హాల్ టికెట్ నంబర్ల చార్ట్, బయోమెట్రిక్, సి.సి టివి ల ఏర్పాటు, బ్లాక్ బోర్డులు, బెంచీలు ఇతర ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంట్ ఇంచార్జ్, పరిశీలకులకు పలు కీలక సూచనలు చేశారు. పరీక్షల నిర్వహణలో మంచి వాతావరణం ఉండేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా నిరంతరం ఉండేలా చూడాలని, సీసీటీవీ పర్యవేక్షణ పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా సిబ్బందికి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా అందజేయాలని అన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియలో ఫోటోలు, వేలిముద్రలను ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల కోసం మంచి వాహన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే

నవాబుపేట్ మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నవాబుపేట్ మండలంలో చురుకుగా కొనసాగుతుంది.మండల పరిధిలోని 42 గ్రామపంచాయతీలలో మొత్తం కుటుంబాలు 13,815 ఉండగా నిన్న శనివారం 8,వ,రోజుకు గాను 9,008పూర్తి చేశామని మిగిలిన 4,807 కుటుంబాలను త్వరలోనే పూర్తి చేస్తామని ఎంపీడీఓ జయరాం నాయక్ తెలిపారు.

# కాన్పుకొస్తే కడుపు కోతలే..

**- ధనర్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆస్పత్రులు - అవసరం ఉన్నా లేకున్నా ఆపరేషన్లు , తగ్గుతున్న సాధారణ ప్రసవాలు**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అవసరం ఉన్నా లేకున్నా వైద్యులు సీజరియేన్ కోసం అమ్మకడుపు కోస్తున్నారు. నార్మల్ డెలివరీకి అవకాశం ఉన్నా ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల ధన దాహానికి ఆపరేషన్ తప్పడం లేదు. నెలలు నిండి నొప్పులు పూర్తిగా వచ్చి సాధారణ ప్రసవం అయ్యే వరకు ఆగడం లేదు. ప్రసవానికి ఇచ్చిన గడువు ముగిసిన కొన్ని గంటలకే కాన్పు చేయాలని గర్భిణి కుటుంబ సభ్యులు పట్టుబడుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు ఆస్పత్రుల వైద్యుల కోతలకు మొగ్గ చూపుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ డెలివరీల సంఖ్య 90 నుంచి 95 శాతం కాగా, నార్మల్ డెలివరీ కేవలం 5 శాతం మాత్రమే జరుగుతుంది. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య ధర్మాన్ని మరిచి వ్యాపార ధర్మాన్ని అలవాటు చేసుకున్నాయి. డెలివరీల విషయంలో పక్కా బిజినెస్ మాఫియాగా మారాయి. నార్మల్ డెలివరీ చేసే అవకాశాలున్నప్పటికీ ఆసప్రత్రి యాజమాన్యాలు సిజేరియన్లవైపే మొగ్గ చూసుతున్నాయి. పేషెంట్లకు వేలకు వేలు బిల్లు భారాన్ని మోపుతున్నాయి. గర్భిణీ మహిళ, కడుపులో ఉన్న బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ, కడుపులో బిడ్డ ఉమ్మనీరు మింగిందనో, బిడ్డ అడ్డం తిరిగిందనో, కడుపులో బిడ్డకు పేవులు చుట్టుకున్నాయనో చెపుతూ పేషంట్లను ఆస్పత్రి సిబ్బంది భయ పెట్టడం షరామామూలైపోయింది. ఇప్పటికిప్పుడు పెద్దాపరేషన్ చేయాలని, లేదంటే తల్లి బిడ్డ ప్రాణాలకు ప్రమాదమని చెప్పి పేషెంట్లను భయపెట్టడం ఆస్పత్రి సిబ్బందికి డాక్టర్లకు రొటీన్ అయిపోయింది. పేషంట్ బంధువులు విధిలేక ప్రాణాలు దక్కితే చాలనుకుని ఆపరేషన్కు అంగీకరించగానే సంబంధిత పత్రాలపై సంతకాలు చేయించుకుంటారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్ పరిస్థితి ఇలాగే ఉంది. ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరు డెలివరీల సంఖ్యను పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుంది. డెలివరీ కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే పేషంట్లలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు కూడా ఉంటారు. అలాంటివారి విషయంలో యాజమాన్యం కనికరం చూపడం లేదని సిబ్బందే చెపుతుండటం గమనార్హం. పురిటి నొప్పులు రావడానికి సాధారణంగా అవసరాన్ని బట్టి గర్భిణీకి ఓ ప్రత్యేకమైన ఇంజక్షన్ చేస్తారు. ఆ ఇంజక్షన్ ప్రభావంతో నోప్పులు వచ్చి నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలుంటాయి. కానీ, అలాంటి ఇంజక్షన్ ఇవ్వొద్దని ఆస్పత్రిలోని మెటర్నిటి వార్డు సిబ్బందికి డాక్టర్లు గట్టిగా చెపుతారని కొంతమంది సిబ్బంది లోగుట్టుగా చెపుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో అమ్మ కడుపు కోతపై ఇంత జరుగుతున్నా నియంత్రించే వ్యవస్థ కరువైపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## : పెబ్బేరు మండల గౌడ సంఘం ప్రభుత్వనికి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుప ́రచడం. కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ నిర్మించారని అన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు వజ గౌని ఉమేష్ గౌడ్, కోశాధికారి రంగస్వామి గౌడ్, బాలరాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, సాయి తేజ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# పాలమూరు విశ్వవిద్యాలయ హాకీ జట్టుకు ఎంపిక





**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని డాక్టర్ అంబేద్కర్ లా విశ్వవిద్యాలయం లో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి హాకీ పురుషుల చాంపియన్షిప్‌లో పాల్గొనేటకు నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో పాలమూరు విశ్వవిద్యాలయ హాకీ పురుషుల జట్టుకు ఎంపిక నిర్వహించినట్లు పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ వై శ్రీనివాస్ తెలిపారు. ఎంపికలకు పాలమూరు విశ్వవిద్యాలయ ఆవరణలో ఉన్న డిగ్రీ పీజీ వివిధ కళాశాల నుండి 80 మంది హాకీ క్రీడాకారులు పేర్కొన్నారు. హొరాహొరీగా నేపడేయగల క్రీడాకారులను పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల హాకీ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గతంలో పాలమృశ్య విధాల హాకీ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నట్లు జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హాకీ సంఘం ఉపాధ్యాక్షుడు బి కుమార్, హాకీ శిక్షకుడు సురేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మన్యం యాదవ్, మహమ్మద్ వహీద్, తదితరులు పాల్గొన్నారు. పియు విశ్వవిద్యాలయం హాకీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు: వి. నర్సింహానాయక్, ఎన్. పరమేష్ నాయక్, ఎం. వెంకటేష్, ఏ. తేజా, ఆర్జున్, పి. రామ్లాల్, కే.శంకర్, పి. హార్షవర్ధన్ ఎస్. ఉమేష్, వీ. కృష్ణ, ఎస్. ప్రశాంత్, సి. ప్రవీణ్ కుమార్, నాగరాజు, ఎం.శివకూమర్, ఎం. అరుణ్ కుమార్, ఎస్. నాగరాజు, ఎన్.రాకేష్, ఎం. భరత్ కుమార్.

## కార్తీక పౌర్ణమి (గౌరీ పున్నమి) సందర్భంగా ఘనంగా ముగిసిన ఆంజనేయ స్వామి ఉత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.... అంతకుముందు జాతర సందర్భంగా దేవాలయాన్ని తోరణాలు,విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ఆలంకరించారు...ఉదయం జల్దిబిందే (పవిత్ర జలాలు)ఊరేగింపుగా తీసుకు వచ్చి స్వామివారికి అభిషేకాలు చేశారు. అదేవిధంగా సాయంత్రం పల్లకి సేవ,రాత్రి ఆకుల పూజ, (పూల తొట్టేలను) లతో భక్తులందరినీ చల్లగా చూడాలని ఆ ఆంజనేయ స్వామిని వేడుకుంటూ,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఘణమైన పూజలు జరిపించారు.ఇట్టి పూజా కార్యక్రమంలో స్వామివారిని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిట్టెం మాధవ రెడ్డి..నారాయణపేట %ూవీజ% చేర్మేన్ శివారెడ్డి.. మాజీ కౌన్సిలర్ మారుతి..దామర్ గిద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. బాల్ రెడ్డి ,మాధవ రెడ్డి..కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ %ఖ%. శ్రీనివాస్ %ఖ%. అశోక్. %చీ%.రాములు. తదితరలు. గ్రామ పెద్దలు .ప్రజలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గౌరీ నోములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనదేవత అయిన గౌరీ దేవి నోములు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నిర్వహించి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ వడికి చేర్చారు.కార్తీక మాసం పౌర్ణమి రోజు గౌరీ దేవి ప్రీతి పాత్రమైన వనాన్ని తీసుకు వచ్చి 21 తోరణాలు పూలు కట్టి 21 రకాల వంటలు వండి,21 ఆకులతో విస్తరి కుట్టి అందులో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. రాత్రి అమ్మవారిని తలుస్తూ భజన కీర్తనలు చేస్తూ స్తుతించారు. శనివారం గౌరీ వ్రతం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదించాలని వేడుకుంటూ వన దేవత గౌరీ దేవి నీ గంగలో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

## ఎంపి డీకే అరుణ కు ఆహ్వానం పలికిన అఖిల భారత యాదవ సంఘం



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీన అఖిల భారత యాదవ సంఘం తలపెట్టిన సదర్ సమ్మేళనానికి అఖిల భారత యాదవ మహాసభ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు శనివారం ధన్వాడ మండలం గున్మకుల గ్రామంలో కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ యాదవ యువత సభ్యులు జూనియర్ లడ్డు యాదవ్ మనివర్ధన్ యాదవ్ కుమార్ యాదవ్ అక్షయ్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు. గోపాల్ యాదవ్ యాదవ మహాసభ సీనియర్ నాయకులు రామచంద్ర యాదవ్ అంజి యాదవ్ చిన్నయ్య యాదవ్ చేన్నకేశవులు యాదవ్ ఉషన్న యాదవ్ తిరుపతి యాదవ్ నాగులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంతో కలిసి ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రెండో సంవత్సరం విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను మొదటి సంవత్సరం విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో కష్టపడి గురువుల అండదండలతో లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం హరిశ్చంద్ర, రాజ్ కుమార్, తిరుపతి, బాలరాజ్, సులోచన, రాజేశ్వరి, లింగప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి, నందిని, కేశవులు, నర్సోజి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ ఉద్యోగం మృతి



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి మోహన్లాల్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.ఉదయం ఇంటి వద్ద పనిచేస్తుండగా గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. ఆర్టీసీ యూనియన్ లో కీలక వ్యక్తిగా పనిచేస్తున్న మోహన్లాల్ మృతి చెందడంతో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా నల్లమల బిడ్డ ప్రొఫెసర్ ఖాసిం

### - పశువుల కాపరి నుండి ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ దాకా ఖాసీం పయనం ఆదర్శనీయం
### - అత్యుత్తమ సేవలతో నల్లమల ఖ్యాతిని పెంచిన ప్రొఫెసర్ ఖాసిం
### - స్వగ్రామం అంబటి పల్లిలో సంబరాలు





**లింగాల, మేజర్ న్యూస్:** చిన్నతనంలో పగలు పశువుల కాపరి గా పశువులతో సహవాసం చేస్తూ వ్యవసాయ పనుల్లో తండ్రికి అండగా నిలుస్తూ రాత్రి వేళల్లో మాత్రం కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా అతి చిన్న వయస్సులో ఎంపికయ్యారు ప్రొఫెసర్ ఖాసిం.ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం కలిగిన నల్లమల ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ ఖాసిం ఓయూ ఆర్ట్స్ కాళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులు కావడంతో ఆయన స్వగ్రామం అంబటిపల్లిలో శనివారం గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఓయూ కీలకపాత్ర వహించిందని, ఎంతోమంది మేధావులకు వేదికైనా గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ఆయన నియామకం నల్లమల ఖ్యాతి మరింత పెరిగిందని తమకు గర్వంగా ఉందని ఎంఆర్పిఎస్ మండల నాయకులు, సామాజిక కార్యకర్త బంగారయ్య అన్నారు. ప్రొఫెసర్ ఖాసిం గూర్చి ఆయన తల్లిదండ్రులైన ఈరమ్మ హుస్సేన్ తో పాటు గ్రామస్తులు వివరించారు. ప్రొఫెసర్ సి. కాశీం నాగర్ కర్నూల్ జిల్లా లోని నల్లమల అటవీ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో పేద మాదిగ కుటుంబంలో ఈరమ్మ, హుస్సేన్ దంపతులకు 1977లో పుట్టారు. పేదరికం మూలంగా చిన్నతనంలో పాఠశాలకు వెళ్లలేదు. పశువులతోనే సహవాసం చేశారు. పశువుల కాపరిగా ఉంటూ నే గ్రామాల్లో కోలాటాలు, నాటకాలు ఆడటం వంటి వాటిల్లో చురుకుగా పాల్గొన్నారు.ఆనాడు ఉన్న వయోజన విద్య కార్యక్రమం ద్వారా అక్షరాలు దిద్దారు. తర్వాత నేరుగా లింగాల మండలంలో ఏర్పాటు అయిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి (1992) వరకు చదివారు. ఆ తర్వాత మెదక్ జిల్లా హత్నూరలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌ని (1994)లో పూర్తి చేశారు. గ్రాడ్యుయేషన్ కోసం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత నిజాం కాలేజీలో (1995-98) చేరారు. కలెక్టర్ కావాలనే కోరికతో విస్తృతాధ్యయనం ప్రారంభించారు. కానీ, నాటి కల్లోల పరిస్థితులు ప్రొ. సి. కాశీంని విద్యార్థి రాజకీయాల వైపు మరల్చాయి. ఒక రకంగా చెప్పాలంటే సామాజిక బాధ్యతగా విద్యార్థి రాజకీయాలను చేపట్టాల్సి వచ్చింది. తను పుట్టి పెరిగిన ప్రాంతం ప్రభావం కావచ్చు, కుటుంబ నేపథ్యం కావచ్చు, లేదా తండ్రికి ఉన్న రాజకీయాల పరిచయం కావచ్చు మొత్తానికి ప్రొ. సి. కాశీం విద్యార్థి ఉద్యమాల వైపుకు ఆకర్షితు లయ్యారు. విద్యార్థి రాజకీయాల్లో ఎటువంటి కృషి చేశాడో, అంతకు మించి చదువుల్లో రాణించారు. విద్యార్థి దశ నుండే వ్యాసాలు రాయడం, ప్రసంగాలు ఇవ్వడం తప్పనిసరి అయ్యాయి. దీని కోసం విస్తృతాధ్యయనం చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ తెలుగు (2001) చేశారు. తెలంగాణ సాధన లక్ష్యంగా సాగుతున్న ఉద్యమానికి, అనుబంధంగా తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ (1998)ని స్థాపించారు. విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేశారు. ఇదే క్రమంలో ప్రతిష్టాత్మక హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రపంచీకరణ వ్యతిరేక కవిత్వం అనే అంశంపై పరిశోధన చేసి, 2003లో ఎం. ఫిల్ పట్టాను పొందారు.ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్ లో 2004లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం వచ్చింది. ఈ సారస్వత పరిషత్తులో సాయంత్రం కళాశాల నడిచేది. ఆర్థిక, సామాజిక పరిస్థితులు బాగాలేని విద్యార్థులు అందులో చేరేవారు. అది కూడా తక్కువ సంఖ్యలో. అక్కడ ఓ కాలేజి ఉంటుందని, అక్కడ చదువు కోవచ్చనే సమాచారం ఎక్కడ ప్రచారంలో లేదు. ఈ పరిస్థితులను గమనింపులోకి తెచ్చుకొని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల సంఖ్యను పెంచారు. క్రమంగా అక్కడి పరిస్థితులను చక్కదిద్దుతూ, విద్యార్థులకు అవసరమైన మానసిక స్థైర్యాన్ని అందించారు. అక్కడ రాత్రిపూట చదువుకున్న విద్యార్థులను ఎందరినో ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దారు. వారందరు ఇప్పుడు పాఠశాల ఉపాధ్యాయులుగా, జూనియర్ కాలేజి లెక్చలర్స్‌గా, డిగ్రీ కాలేజి లెక్చరర్స్‌గా, రాజకీయ నాయకులుగా, పోలీస్ ఆఫీసర్లుగా, వివిధ వ్యాపార సంస్థల్లో సభ్యులుగా స్థిరపడ్డారు. సారస్వత పరిషత్తు కళాశాలకు ప్రిన్సిపల్‌గా రెండేళ్లు సేవలందించారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రపంచీకరణ వ్యతిరేక సాహిత్యం అనే అంశంపై పరిశోధన చేసి, 2009లో పిహెచ్డీ పట్టాను సాధించారు. హైదరాబాదు లోని నిజాం కళాశాలలో 2018 వరకు ఆచార్యులుగా విధులు నిర్వహించారు. 2019లో ఓయూ కళాశాల పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులుగా ఉండి అత్యుత్తమ సేవలను అందించారు. 2022 ఆర్ట్స్ కళాశాలలో తెలుగు భాష విభాగానికి చైర్మన్ గా పనిచేసి తెలుగు భాషకు ఔన్నత్యాన్ని భవిష్యత్ తరాలకు అందించే విధంగా కృషి చేశారు. అతిపిన్నవయసులోనే ఖాసిం ఓయూ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ గా 2024 నవంబర్ నెలలో ఇటీవలనే నియమితులయ్యారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న నల్లమల ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రొఫెసర్ ఖాసిం తోడ్పాటు అందించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చింతరేవుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కోరకోండయ్య వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఓపెన్ టూ ఆల్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం సరితమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలతో పాటు చదువులో కుడా రాణించాలని,క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం కలుగుతుందని, గత ప్రభుత్వంలో క్రీడా లకు సరైన ప్రోత్సాహం లేక క్రీడాకారులు నిరుత్సాహనికి గురైన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గద్వాల ప్రాంతాన్నికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, క్రీడలలో యువతకు ప్రోత్సహించే దిశగా నా వంతు కృషి ఉంటుందని సరితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ అమరావాయి కృష్ణారెడ్డి, డి.ఆర్.శ్రీధర్,సీసాలు వెంకట్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,కుర్వ శ్రీనివాసులు,అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, పెదొడ్డి రామకృష్ణ, ప్రహ్లాద్,గుడ్డెందొడ్డి నర్సింహులు,జంగిలప్ప, నల్లారెడ్డి, ఆంజనేయులు, కపట్రాల వెంకట్రాములు, నాగేంద్ర,ఓబులోనిపల్లి పరుశరాముడు,ఆంజనేయులు,ఈశ్వర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రూప్ -3 పరీక్ష నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు : ఎస్పీ డీ. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ నేడు,రేపు నిర్వహిస్తున్న గ్రూప్- 3 పరీక్షలకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ డి జానకి తెలిపారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ త్రీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్- 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్లు,అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలని,పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని,పరీక్షా నియమాలను పాటించడం ద్వారా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే వారికి సహకరించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీ. సీ. ఆర్బీ.డీ ఎస్పీ రమణా రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్, ఏజాజ్ పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు

**నారాయణపేట మేజర్ న్యూస్:** నేడు, రేపు టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-3 పరీక్ష కారణంగా రేపు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి జరగదని, కావున జిల్లా ప్రజలు వినతులను ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావద్దని ఆమె కోరారు. పై విషయాన్ని గమనించాలని, వ్యయ, ప్రయాసాలకోర్చి కలెక్టరేట్‌కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది : జిల్లా ఎస్పి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న రాములు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొంది శనివారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ హెచ్ సి ర్యాంక్ పట్టీలు ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందనివిధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ రహ్మాతుద్దీన్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలో పనిచేస్తున్న ఎ నుమ రైటర్లు సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా సర్వే చేయాలని మాగనూరు ఎంపీడీఓ రహ్మాతుద్దీన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నేరడగం, వర్కూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పనులను పరిశీలించారు. ప్రతి ఎన్యు మరేటర్ పది నుంచి 15 ఇండ్ల సర్వే తప్పకుండా చేయాలన్నారు. ఇప్పటికీ 60 శాతం కులగణన సర్వే చేసినట్లు వారు తెలిపారు. గ్రామాలకు సర్వే కోసం వచ్చిన అధికారులకు స్థానిక కుటుంబ సభ్యులు యజమానులు సహకరించాలని వారు కోరారు. ఎంపీడీఓ వెంబడి పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, సర్వే అధికారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జర్నలిస్టుల దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ జర్నలిస్టుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జర్నలిస్టుల తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర అమోఘమన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, కృష్ణయ్య, రామచందర్, శ్రీనువాసులు, బాలయ్య, అశోక్, కస్తూరి శ్రీను, రాజన్న, భాస్కర్, హాజీ, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## వేధింపులకు గురి అయితే ధైర్యంగా ఫిర్యాదు చేయండి




**బిజినపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థినులు ,మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలనీ షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి అన్నారు, షీటీం ని సంప్రదించి పిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యాంగ ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తాం అని అన్నారు, ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు, టీ సేఫ్ అప్ గురుంచి వివరించారు. మరియు భరోసా కేంద్రం కో ఆడినేటర్ శ్రీలత భరోసా యొక్క సేవలు పోక్సో చట్టం గురుంచి వివరిస్తూ ఈ సమాజం లో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఏక్కువగా వేధింపులకు గురి అవుతున్నారని జాగ్రత్తగా ఉండాలే తప్ప అధైర్య పడొద్దని వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండ పోలీసులకు తెలపాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ గారు మరియు అధ్యాపకులు ,విద్యార్థులు, షీ టీం మెంబర్ వెంకటయ్య, భరోసా టీం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకుంటే నే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని కూర శివకుమార్ తెలిపారు. శనివారం మండలంలో నీ తిరుమలం పల్లి గ్రామానికి చెందిన కూర శివకుమార్ చంద్రాస్ పల్లి గాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యనభ్యసిస్తున్న దాత శివకుమార్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. దీంతోపాటు 25 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకోవడమే నా ముందు నా లక్ష్యం అని ఆయన అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదువుకొని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థుల కోసం ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, పరీక్ష ఫీజు చెల్లించడంతో పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు కూర శివ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపీఓ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా కొనసాగుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన ఇంటింటి సర్వే ను శనివారం ఎంపీఓ విజయలక్ష్మి పరిశీలించారు. కున్సి గ్రామంలో కొనసాగుతున్న సర్వే ను ఎంపీఓ పరిశీలించి సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా సర్వేలో కుటుం బాల వివరాలు నమోదు చేసుకోవాలని ఎన్యుమరేటర్లకు పలు సూచనలు సూచించారు. కృష్ణ, ఎన్యుమరేటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాణిక్ రావు ఠాక్రేను కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన కాంగ్రెస్ నాయకులు మాణిక్ రావు ఠాక్రే ను మహారాష్ట్ర లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ దగ్గర వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొనేందుకు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు అందులో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డితో వెంకటేష్ కలిసి ఏర్పాట్లను చూస్తున్నారు ఈ సభకు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కరిగే రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ కర్ణాటక సీఎం సిద్ధిరామయ్య తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రచార కమిటీ ఇన్చార్జి నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చెంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రచారాల్లో పాల్గొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చెన్నారం గుంటి సురేందర్ హంస వర్మ సురేందర్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర ఇంటి సర్వే



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరులో జరుగుతున్న సర్వేను తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎన్యుమారెటర్స్ కు సూచిస్తూ సర్వేలో తప్పులు లేకుండా చేయాలని, క్లుప్తంగా కుటుంబ సభ్యుల యొక్క వివరాలను పూర్తిగా సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. కుటుంబ ఇంటి సర్వేను చేస్తున్న ఎన్యుమారెటర్స్ లందరూ ప్రతి ఇంటింటిని సందర్శించి పూర్తి వివరాలను సేకరించాలని రవికుమార్ సూచించారు. గ్రామాలలో సర్వే చేస్తున్న ఎన్యుమారెటర్స్కు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. తహసిల్దార్ కార్యాలయం అసిస్టెంట్ రవికుమార్, అంగన్వాడీ టీచర్, ఆయా గ్రామాల ఎన్యుమారెటర్స్ పాల్గొన్నారు.

## జక్లేర్ గ్రామ చెరువు కట్ట రహదారిపై మరమ్మత్తులు చేపట్టాలి

### - సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** జక్లేర్ గ్రామ చెరువు కట్ట రహదారిపై కంకర తేలి వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ గౌడ్ అన్నారు. జక్లేర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 8 వరకు కురిసిన భారీ వర్షాలకు రహదారులు కోతకు గురికావడంతో జిల్లాలోని ఆయా రోడ్లకు మరమ్మతుల కోసం నిధులు కేటాయించిందని అందులో భాగంగానే జక్లేర్ అంతరాష్ట్ర రహదారి నుంచి పెద్ద జట్రం గేట్ వరకు రూ 9.50 లక్షలు మంజూరు చేసిందని దానికి గాను గుత్తేదారులు కూడా ప్యాచ్ వర్క్ పూర్తి చేశారని కానీ జక్లేర్ చెరువు కట్టపై ఉన్న రహదారిని మాత్రం పూర్తిగా వదిలేశారని తెలిపారు.ఈ రహదారిని అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి తక్షణమే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అధ్వానంగా మారిన రహదారిని బీటీ రహదారిగా మార్చి వాహనదారుల ఇక్కట్లను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాజా గౌడ్,కె.బి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
17 నవంబరు 2024

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో ఆదివారం 11 కే వి విద్యుత్ వైర్ల క్రింద చెట్లను తొలగించడం వలన విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ లైన్ మెన్ ఫయుమ్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లేకుంటదని తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు స్నేహితుల మధ్య ఘనంగా జరిగాయి. అందరిలో కలుపుగోలుగా ఉండి అందరికీ ప్రేమ ఆప్యాయతలు పంచె మంచి మనసున్న మహేష్ యాదవ్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, రాజు, రవి,శ్రీకాంత్ అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని గూడేబల్లూర్ గ్రామంలో శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు,ఆరాధన,అభిషేకార్చనలు నిర్వహించారు. భక్తులు, మహిళలు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు,భక్తులు, మహిళలు వైభవంగా కార్తీకదీపాలు వెలిగించారు. ఆలయాల్లో కార్తిక దీపోత్సవంతో ఆధ్యాతిక శోభ వెల్లివెరిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన

### పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వాకిటి లలిత..



**మక్తల్ మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని మక్తల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. లక్ష పుష్పార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత పాల్గొన్నారు. పట్టణంలో ప్రాతనమైన బ్రాహ్మణవాడలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి కార్తిక మాసంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పేరుమీద లక్ష పుష్పార్చన కార్యక్రమంను చేపట్టామని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్ తెలిపారు. ఇట్టి పుష్పార్చన కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ రాధిక శేషగిరి , వాకిటి మానస, బి.గణేష్ కుమార్, జి .రవికుమార్, కల్లూరి గోవర్ధన్, బోయ నరసింహ, అనంపల్లి రమేష్, అర్చకులు శ్యాంసుందర్ జోషి, వంశీ జోషి, డి వి చారి, గోవిందయ్య, మఠం వాదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్య బోధన కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలి

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

### - అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలుగా జిల్లాలోని అంగన్వాడి సెంటర్లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం బిజినపల్లి లోని 5వ అంగన్ వాడి కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధ్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ అంగని వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడి లో ఇచ్చే గుడ్డు నాణ్యతలను స్వయంగా పరిశీలించారు,మరియు ప్రి స్కూల్ పిల్లల హాజరును కలెక్టర్ పరిశీలించారు. అంతే కాకుండా అంగనీ వాడి కేంద్రములో ఉన్న పిల్లల,ఎత్తుల,బరువులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి సిడిపిఓతో అడిగి తెలుసుకున్నారు. సిడిపివోలు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యమైన గుడ్లను సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులకు రైమ్స్ తో పాటు బొమ్మలతో గుర్తింపు పదాల గుర్తింపు లను పరిచయం చేయించాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, బిజినపల్లి సిడిపిఓ సంగీత, అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరి, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో నో బ్యాగ్ డే





**కృష్ణ మేజర్న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు పుస్తకాల భారాన్ని, ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతినెలా మూడవ శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ తెలిపారు. శనివారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. మన చుట్టు ఉన్న పరిసరాల పరిశుభ్రత,వాతావరణ పరిరక్షణ, పచ్చదనం, ఆహారపు అంశాలు, జంతువులు, పక్షులు, ప్రకృతి అంశాలపై డ్రాయింగ్ తో పాటు విద్యార్థులకు ఖో-ఖో, రన్నింగ్, స్కిప్పింగ్, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వినోదాత్మక అంశాల సమాహారమే నో బ్యాగ్ డే కార్యక్రమమని విద్యార్థుల్లో దాగి ఉన్న అద్భుతమైన సామర్థ్యాలు , నైపుణ్యాలు వెలికితీసి వారిని చైతన్యం చేసేందుకు నో బ్యాగ్ డే కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో మానసిక ,శారీరక దృఢత్వం, ఏకాగ్రతతో విద్యార్థులు చదువుల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఆనంతరం నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించిన్నట్లు ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, అస్మా నిషాత్, శ్రావణి, పాఠశాల సిబ్బంది శివమ్మ ,సోఫీ ,సురేఖ, చాంద్ బి, పద్మమ్మ ,నర్సమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### -ఎస్పీ యోగేష్ గౌతమ్ - పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: -డిఎస్పీ ఎన్ లింగయ్య





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నేడు రేపు రెండు రోజులు గ్రూప్-%×××% రాత పరీక్ష జరుగుతుండంతో నారాయణపేట పట్టణంలో (13) కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ 163 (144) సెక్షన్ విధించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు... నేడు ఉదయం 0600 నుండి రేపు రాత్రి 8:00 గం: వరకు అమల్లో వున్నది మరియు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఎస్పి తెలిపారు. అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే 2 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష వేళలు: ఉదయం 10:00 నుండి 12:30 గంటల వరకు మరియు మద్యాహ్నం 3:00 గంటల నుండి 5:30 గంటల వరకు నిర్వహించబడుతుంది. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని సూచించారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పరీక్షా కేంద్రాల వద్ద మొత్తం 100 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డిఎస్పీ నల్లపు లింగయ్య భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... పరీక్ష కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్-163 (144) సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని, ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రం చుట్టూ 360 డిగ్రీలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి అభ్యర్థులు, చీఫ్ సూపర్డెంట్స్, అబ్జర్వర్లకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని, పోలీసులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని గేటు దగ్గర అప్రమత్తంగా ఉండి ప్రజలు ఎవరు గుమి కూడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడనే వాహనాలు దూరంగా ఉంచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలని తమ కేటాయించిన దగ్గర ఉండి పరీక్ష పూర్తయ్యే వరకు మరియు పేపర్లు రిటర్న్ వెళ్లే వరకు అక్కడే విధుల్లో ఉండాలని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోనికి పంపేటప్పుడు గేటు దగ్గర క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, గ్రూప్ 3 ఎగ్జామ్ కోఆర్డినేటర్ శంకరయ్య, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, కృష్ణదేవ్, నరేష్, రమేష్, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ హోల్డ్ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో వెంకటయ్య



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వేను శనివారం రోజు పులికల్ ,రాజాపురం ,బైనపల్లి గ్రామాలలో జరుగుచున్న హౌస్ హోల్డ్ సర్వే పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ హౌస్ హోల్డ్ సర్వేలో ఎలాంటి పొరపాటు లేకుండా సర్వే నిర్వహించవలెనని ఎన్యూమరేటర్స్ కు, పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. ఒకే ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు అన్నదమ్ములు నివసిస్తుంటే వారికి వేరువేరుగా వంట చేసుకుంటూ ఉంటే వారిని విడిగా వేరే కుటుంబముగా నమోదు చేయవలెను అలాకాకుండా ఒకే వంట పై ఆధారపడి ఉంటే ఒకే ఇంటిగా పరిగణించవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్స్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రూప్ త్రీ పరీక్షలకు సర్వం సిద్ధం

## - పరీక్ష కేంద్రాలను పర్యటించిన ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ :** 17,18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు: జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రేపు ఎల్లుండి అనగా 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ గారు తెలిపారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి, జిల్లా పోలీసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అభ్యర్థులు హాల్ టికెట్లు మరియు అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవడం, పరీక్షా నియమాలను పాటించడం ద్వారా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి. పరీక్ష కేంద్రాల వద్ద 163 %దీచీూ% అమలు పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే వారికి సహకరించగలరని పేర్కొన్నారు. గ్రూప్ 3 పరీక్షా కేంద్రం %చీ=% డిగ్రీ కళాశాల సందర్శించినారు.ఈ కార్యక్రమంలో %ఙూా ఙజ=దీ% రమణా రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్, ఏజజ్ పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామి ని దర్శించుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కేవీ స్వరాజ్యలక్ష్మి

**అచ్చంపేట మేజర్న్యూస్:** మండల పరిధిలోగల శ్రీశైల క్షేత్ర ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామిని శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే స్వరాజ్యలక్ష్మి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మికి జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ తార సింగ్ మరియు ఉమామహేశ్వర ఆలయ ఈవో శ్రీనివాసరావు పాలక మండలి సభ్యులు వాడకట్టు వినోద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లా వైద్యాధికారి వెంట ఫార్మసిస్ట్ శ్రీనివాసులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన షీ టీమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని తదితర అంశాలపై విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బల రాజు మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న పిల్లలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేసిన, వేధిస్తున్న ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును బంగారంలా తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930 ,108, 100, 112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రూప్-3 అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈనెల 17,18 తేదీలలో గ్రూప్-3 పరీక్షలు జరుగుతున్నందున పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు ( ఉ. 9.00 నుండి 9.30 గంటలకు) (మధ్యాహ్నం 2.30 గంటలకు) చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుండి తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమతించడం జరగదని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్న అవసరం మేరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెంటర్ల వారీగా సాయుధ చైతన్య ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలో 456, జ్ఞానప్రభ జూనియర్ కాలేజిలో 288, శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజిలో 240, సరస్వతి హై స్కూల్ ఏసి క్యాంపస్ లో 432 మరియు మెయిన్ క్యాంపస్ లో 432, నోబుల్ హై స్కూల్ ఇంగ్లీష్ మాధ్యమంలో 240, శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్ లో 288, ఇండో ఇంగ్లీష్ హై స్కూల్ లో 240, మాంటిస్సోరి ట్రాడిషన్స్ హై స్కూల్ లో 240, దయానంద విద్యా మందిర్ హై స్కూల్ లో 192, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో 360, గవర్నమెంట్ జూనియర్ కాలేజి ఫర్ గర్ల్స్ లో 228, ఎం.ఎ.యల్.డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజి లో 564, గవర్నమెంట్ జూనియర్ కాలేజి లో 432, అబ్రహాం మెమోరియల్ హై స్కూల్ లో 240, విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ లో 231, నవోదయ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్ లో 408, కాకతీయ హై స్కూల్ లో 240, గవర్నమెంట్ హై స్కూల్ ఫర్ బాయ్స్ లో 360, కోటం మాణిక్యమ్మ జూనియర్ కాలేజి లో 240, విశ్వ భారతి టెక్నో ప్లే స్కూల్ లో 408, ఎస్ వి ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి లో 731, శ్రీ కృష్ణవేణి జూనియర్ కాలేజి లో 312, ఎస్ వి ఎం కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో 384, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ లో 384 మొత్తం 8,570 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అభ్యర్థులంతా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పాటిస్తూ, ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నాయకులు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండలంలో మల్లాపూర్ గ్రామానికి చెందిన కొప్పుల కృష్ణయ్య(45) అకాల మరణం చెందారు. మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు 50 కేజీ ల బియ్యం ఆర్థిక సహాయన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు పట్నం బంగారు ,సీనియర్ నాయకులు తిరుపతయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ శేఖర్ యాదవ్, లక్ష్మారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కొప్పుల వెంకటయ్య, చెన్నయ్య, వెంకటయ్య, మన్యం, కొప్పుల, శేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుకుమార్ రెడ్డి, అయ్యన్న గౌడ్, చెందర్ రెడ్డి, బంగారి, రవీందర్ రెడ్డి, సైదులు, సాయిలు, బంగారి, శ్రీకాంత్, గోపాల్, గంగూలీ, మహేష్, వెంకటయ్య , చెన్నయ్య,పార్టీల కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గున్ముక్ల కడపరాయ వసతి గృహాన్ని ప్రారంభించిన పాలమూరు ఎంపీ అరుణ



**ధన్వాడ మేజర్‌న్యూస్:** గున్ముక్ల గ్రామంలో స్వయంభూ కడపరాయ దేవస్థానం దగ్గర ఆలయ కమిటీ చైర్మన్ చిన్నగౌని శ్రీనివాస్ రెడ్డి తన స్వంత నిధులతో భక్తుల కొరకు నిర్మించిన వసతి గృహాన్ని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు పూజారి నాగార్జున ఎంపీడీకే అరుణమ్మకు స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ డెవలప్మెంట్ కొరకు అభ్యర్థించగా ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్లను గుర్తించి నివేదిక సమర్పించాలి

### - కలెక్టర్ విజయేంద్ర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ పనులకు ఇంటి నిర్మాణం అవసరాలకు ఇసుక రీచ్‌లను గుర్తించి జిల్లా స్థాయి ఇసుక కమిటీకి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్, రెవెన్యూ, భూగర్బ జల వనరుల శాఖ, మైన్స్ శాఖఅధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ అవసరాలకు, మన ఇసుక వాహనం ఆన్ లైన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక లభ్యత కు చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్, రవాణా జరగకుండా చూడాలన్నారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్, జడ్చర్ల పట్టణంలో ప్రజలు ఇండ్లు నిర్మాణానికి ఇసుక లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.వర్షాలు ఆగిపోవ డంతో నిర్మాణాలు జరుగుతున్నాయని, అధికారులు ప్రణాళిక ప్రకారం ఇసుక రీచ్‌లను గుర్తించి సంబంధిత అధికారులు సామాన్య ప్రజలకు ఇసుక లభ్యం అయ్యేలా చూడాలన్నారు.పట్టదార్ లు దరఖాస్తు చేసుకున్న వాటికి ఇసుక రీచ్ కు అనుమతులు త్వరగా మంజూరు చేయాలన్నారు. సమావేశంలో గనుల శాఖా సహాయ సంచాలకులుసంజయ్, భూగర్భ జలవనరుల శాఖ డి.డి.రమాదేవి, టి.జి.ఎం.డి.సి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రంగా రెడ్డి, ఉన్నారు.

## కేజీబీవీ ఖాళీపోస్ట్‌ల మెరిట్ లిస్ట్ విడుదల

**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నారాయణపేట జిల్లాలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో వివిధ కారణాలవల్ల ఏర్పడిన ( 3 ) ఖాళీలు పిజిసి ఆర్టి ఆంగ్లము ( 1 ) , సిఆర్టి తెలుగు ( 1 ) మరియు పియిటి ( 1 ) కాంట్రాక్టు పద్ధతిలో భర్తీక జులై 2023 లో ఆన్లైన్ పద్ధతిలో రాత పరీక్ష ద్వారా భర్తీకి సంబంధించి క్యాటగిరి ల వారీగా మెరిట్ కం రోస్టర్ టెంటేటివ్ ప్రొవిజినల్ లిస్టు 1 : 3 ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయణపేట కార్యాలయం నోటీస్ బోర్డ్ యందు మరియు Adenarayanpet.weebly.com నందు శనివారం రోజు ప్రకటించబడినది. ఇట్టి జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రేపు మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయణపేట కార్యాలయము నందు సమర్పించాలి. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించబడవు . కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించగలని డిఈవో అబ్దుల్ గని శనివారం ఒక ప్రకటనలో తెలుపారు.

## సన్నవడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుంది

### - జిల్లా కలెక్టర్ బాదావత్

### - రైతుల అధైర్య పడాల్సిన అవసరం లేదు, రైతుల ఖాతాల్లోనే నేరుగా 48 గంటల్లో డబ్బులు జమ

### - మంగనూరు, లట్టుపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుందని, రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు స్పష్టం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు లట్టుపల్లి గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతం వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని,వెంటనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో మార్పులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు వాళ్ళు సూచనలు సలహాలు అందిస్తామని, అందుకు అనుగుణంగా రైతులు జాగ్రత్తగా తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం రజిత, సిసి కళావతి, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట, జేడిపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా రఘుపతిపేట పిహెచ్ సి సెంటర్ ను పరిశీలించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతన్నలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరతోపాటు 5వందల బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు, రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు, టెక్నికల్ ప్రాబ్లం వల్ల రుణమాఫీ కానీ రైతులకు ఈ సంవత్సరం చివరి నాటికి రుణమాఫీ చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, భూపతిరెడ్డి, చిన్న రాంరెడ్డి, ఎజాస్, సంజీవ్ యాదవ్, పడకంటి వెంకటేష్, జమ్మల శ్రీకాంత్, సంతు యాదవ్, దున్న సురేష్, రమకాంత్ రెడ్డి, రవీందర్, శివ, నిజాముద్దీన్, అధికారులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### - మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్‌న్యూస్:** బాధ్యతలను విస్మరించకుండా పనిచేస్తూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. శనివారం మండల పరిధిలోని పిఎస్ ఎంసి తండా, శాయిన్ పేట ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత డిసెంబర్లో నిర్వహించిన నాస్ మాక్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను, విద్యార్థుల ప్రతిభ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీ కు సూచించారు. టీచింగ్ డైరీ పైన ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను పద్ధతి ప్రకారం అమలు పరచాలన్నారు. కులగణన సర్వే సకాలంలో పూర్తి చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

www.suryaa.com

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757